Nava Telangana Dt 07/08/23

# గద్దర్ మృతిపై మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి సంతాపం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సంతాపం తెలిపారు. ఈ మేరకు అదివారం ఆయ న ఒక ప్రకటన విడుదల చేశారు. గద్దర్ జీవితం అణగారిన వర్గాల అభివృద్ధి కోసం నిరంతర పోరా టం.. 'అన్యాయానికి, అణిచివేతకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడానికి తన విప్లవ గీతాలతో ప్రజలను చైతన్యవంతం చేశారని మెట్రో ఎండీ గుర్తుచేశారు. గద్దర్ మృతి చాలా బాధాకరం అని, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని చెప్పారు. 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణమా'..బండెనక బండిగట్టి' 'భద్రం కొడుకో' వంటి పాటలు మొదలైనవి తెలుగు రాష్ట్రాలు, ముఖ్యంగా తెలం గాణ విప్లవ సాహిత్యం, చరిత్రలో చాలా కాలంపాటు గుర్తుండిపోతాయని తెలిపారు. స్ఫూర్తిదాయకమైన పాటలను తక్షణమే వినిపించే అతని సరళమైన, మట్టి శైలి నుంచి.. తాను తెలుగులో థీమ్ ఆధారిత కవిత్వం, పాటలుఎలా రాయాలో చాలా నేర్చుకున్నానని ఆయన గుర్తు చేసుకున్నారు.